


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 21 ఆగష్టు 2025 పేజీలు 8


# చెత్త కార్యాలయం..?



- నీతులు చెప్తాం... కానీ మేం పాటించం..!
- ప్రజల ఆరోగ్యం ఏమైతే మాకేంటి..?
- మురికి కుపంగ ఎంపీడీవో. తాసిల్దార్ కార్యాలయాలు
- పారిశుద్ధ్యాన్ని పట్టించుకోని అధికారులు

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** నీతులతో కూడిన ఆదేశాలు ఇవ్వడమే మా బాధ్యత... కానీ మేం ప్రభుత్వ ఇచ్చే ఆదేశాలు పాటించం అనే విధంగా పెద్దమందడి మండల పరిషత్ అధికారుల పనితీరు ఉన్నది.. గత పది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు రావడంతో ప్రభుత్వం పారిశుద్ధం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు పక్కా ఆదేశాలు జారీ చేసినప్పటికీ పెద్దమందడి అధికారులు మాత్రం తమ నిర్లక్ష్యపూ జాడ్యం ని వదులుకోవడం లేదు. ప్రజల ఆరోగ్యం ఏమైపోయినా పర్వాలేదు తమ జీతాలు మాత్రం నెల నెల వస్తున్నాయా లేదా అన్నట్లుగా వారి విధి నిర్వహణ ఉన్నట్లుగా అర్థమవుతుంది.. పెద్దమందడి మండలపరిషత్. తాసిల్దార్



కార్యాలయాల ముందు వర్షపు నీరు నిలిచిపోవడంతో పాటు చెత్తాచెదారంతో కార్యాలయాలు దర్శనమిస్తున్నాయి వర్షపు నీరు నిలిచిపోవడంతో కార్యాలయం ముందు పాకరా పట్టినసీసీతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆగస్టు 15 రోజున జెండా కోసం ఏర్పాటుచేసిన మూడు రంగుల కాగితాలు కిందపడి అపరిశుభ్రంగా తయారయింది. కనీసం కార్యాలయాల ముందు పూడ్చే నాధుడు లేక ఇది కార్యాలయమా లేదా బందరు దొడ్డే అన్న చందంగా తయారైంది. కనీసం పారిశుధ్యం కార్మికులతో కూడా చెత్తను తొలగించలేని పరిస్థితిలో స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉండడం విశేషం.. ప్రతి శుక్రవారం ప్రభుత్వం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నప్పటికీ అధికారులకు శు క్రవారం అయిన సోయితో కార్యక్రమాన్ని నిర్వహిద్దాము అనే జ్ఞానం లేకుండా పోయిందనీ విమర్శలు వినిపిస్తున్నాయి .. వివిధ గ్రామాల ప్రజలకు పారిశుద్ధ్య చర్యలపై అవగాహన కల్పిస్తున్న మండల పరిషత్ అధికారులు కంచె చేను మేసిన చందంగా వారి పనితీరు ఉండటంపై మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో ను పరిశుద్ధంపై ప్రశ్నించగా పారిశుద్ధ్య కార్మికులతో క్లిన్ చేయిస్తామని తెలిపారు.

# చెక్‌డ్యామ్ కొట్టుకుపోయినట్లు కేటీఆర్ నిరూపించాలి

- లేదా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి
- కేటీఆర్‌కు సవాల్ విసిరిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాచాల వద్ద చెక్‌డ్యామ్ కొట్టుకుపోయినట్లు కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా, ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో తప్పుడు సమాచారాన్ని, అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాడని కేటీఆర్ పై మండిపడ్డారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. దమ్ముంటే కేటీఆర్ చెక్ డ్యామ్ కొట్టుకుపోయినట్లు నిరూపించాలని, లేనిపక్షంలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాచాల వద్ద చెక్ డ్యామ్ తెగిపోలేదని, గతంలో వరద నీటిని మున్ గల్ చెడ్ చెరువు నింపడానికి గతంలోని ప్రభుత్వం గైడ్‌వాల్‌ను నిర్మించిందని, భారీ వరద ఉధృతికి ఆ గైడ్ వాల్ తెగి పంట పొలాల్లోకి నీరు వెల్లిందని తెలియజేశారు. గైడ్ వాల్ తెగి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఎమ్మెల్యే జియంఆర్ భరోసా ఇచ్చారు. చెక్ డ్యామ్ గురించి వాస్తవాలు పూర్తిగా తెలుసుకోకుండా ఎవడో అనామకుడు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్ లో కుర్చీని ట్విట్టర్ లో పెట్టేవాడిని దద్దమ్మ అంటారని కేటీఆర్‌ని విమర్శించారు. మంగళవారం నాడు ఇరిగేషన్ శాఖ ఈఈ రాచాల వద్ద చెక్ డ్యాం ను పరిశీలించి, వరద ఉధృతితో చెక్ డ్యామ్‌కు ఎలాంటి ముప్పు వాటిల్ల లేదని, చెక్ డ్యామ్ చెక్కుచెదరకుండా ఉందని రిపోర్ట్ ఇచ్చారని, అధికారులు ఇచ్చిన నివేదికను పక్కనపెట్టి, చెక్ డ్యామ్ కూలినట్టు ట్విట్టర్లో తప్పుడు ప్రచారం చేస్తూ కేటీఆర్ శునకానందం పొందుతున్నాడని మండిపడ్డారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడమే కాక ముఖ్యమంత్రిని ఉద్దేశించి పదే, పదే పిచ్చి వాగుడు మానుకుని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే సంస్కారంగా ఉంటుంది లేకుంటే సన్యాసులుగా సంబోధించాల్సి వస్తుందని అన్నారు.

# భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

**-పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ నిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి లో 32 మంది రైతులకు చెందిన 6.28 ఎకరాల భూమికి సంబంధించిన రూ.95,68,032 లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులు నిరాశ చెంద వద్దని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, సేల్స్‌రిజిస్టర్‌ను పరిశీలించారు. రైతులు భూమి ప్రకారమే ఎరువులు వాడాలని, అధిక వాడకం వల్ల నేలా సాంద్రత దెబ్బతింటుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ను ఆదేశించారు. యూరియా అమ్మకాలు జరిపే సమయంలో రైతుల ఉన్న భూమిని బట్టి యూరియా అమ్మకాలు చేయాలని సూచించారు. యూరియా అమ్మిన వెంటనే ఈ పాస్ (%వ ్రూూ%) మెషిన్ లో అప్డేట్ చేయాలనీ , బిల్ బుక్స్ , స్టాక్ రెజిస్టర్స్ మైంటైన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూరియా పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. రైతులకు రాయితీతో కూడిన ఒక బస్తా 265 రూపాయలకు చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు



చేపడుతున్నామని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి పూర్ణ చందర్ రెడ్డి,ఇతర వ్యవసాయ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నారాయణపేట ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర జిల్లా నాయకులు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చేస్తూ బాన సంచారం కాలిచి స్వీట్లు పండ్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిర్కపల్లి గ్రామ వ్యక్తికి డాక్టరేట్



**రేవల్లి (ఏదుల) మేజర్‌న్యూస్:** ఏదుల చిర్కపల్లి గ్రామానికి చెందిన తల్లారి అలివేలమ్మ,లక్ష్మయ్య యొక్క కుమారుడు కురుమూర్తి భౌతిక శాస్త్రం లో డాక్టరేట్ పట్టా పొందారు. పది వరకు చెన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఇంటర్,డిగ్రీ వనపర్తిలో పూర్తి చేశారు. కొంతకాలం అమృతఅక్షిత కాలేజ్‌లో లెక్చరర్‌గా పనిచేస్తూ, పాలమూరు యూనివర్సిటీలో సీటు సంపాదించి పీ.జీ పూర్తిచేశారు. అనంతరం ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటుచేసిన భౌతికశాస్త్ర రంగంలో, చేసిన పరిశోధనలో డాక్టరేట్ పట్టా పొందారు. బుధవారం యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డా.వి. నారాయణ, యూనివర్సిటీ ఉపాకులపతి ప్రొఫెసర్ యం. కుమార్ చేతుల మీదగా పీహెచ్డీ కాన్వకేషన్ ను అందుకొన్నారు. దీంతో తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక చేయూతనిస్తూ ఆదుకుంటున్నా అభిమన్యు రెడ్డి

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామనికి చెందిన కుమ్మరి మల్లేష్(34) మరణించడం జరిగింది. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ముస్తాఫా, రాజేందర్, రషీద్, యాదయ్య, ఆంజనేయులు, రవి, కృష్ణయ్య, సత్యం, చెన్నయ్య, నారాయణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకద్రలో ఇంగ్లీష్, రసాయన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు చరిత్ర బోధించుటకు 2025 -26 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె పద్మావతి బుధవారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయగోరే అభ్యర్థులు సంబంధిత పీజీలో కనీసం 55% మార్కులు, ఎస్సీ ఎస్టీలు అయితే 50% మార్కులు పీజీలో కలిగి ఉండాలి. పీహెచ్డీ, నెట్, సెట్ అర్హతగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు తమదరఖాస్తులను ఈనెల 22వ తేదీ వరకు గవర్నమెంట్ డిగ్రీకాలేజ్ దేవరకద్రలోసమర్పించాలని ప్రధానాచార్యులు సూచించారు. అభ్యర్థులు ఈనెల23వతేదీ ఉదయం11 గంటలకు ప్రభుత్వ డిగ్రీకళాశాల దేవరకద్రలోఇంటర్వ్యూలునిర్వహించబడుతుందనిడాక్టర్‌కేపద్మావతి తెలిపారు.

## మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### - జిల్లా మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మెడికల్ ల అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ తెలిపారు. బుధవారం వనపర్తి పట్టణంలోని మెడికల్ షాప్ అసోసియేషన్ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ బాలయ్య, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ జైనీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించారు.నూతన అధ్యక్షునిగా సురేష్ కుమార్, సెక్రటరీగా మద్దిలేటి, ట్రెజరర్‌గా మణికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకం తో అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు మెడికల్‌షాప్ యజమానులకు అందరికీ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాం అని తెలిపారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల టెండర్లు

**,చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** అమ్మాపురం గ్రామ సమీపంలోని వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. కురుమూర్తిస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతరకు సంబంధించి బుధవారం జాతర మైదానంలోని అన్నదాన సత్రంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,ఈవో మదనేశ్వర్‌రెడ్డి,పాలకవర్గ సభ్యుల నేతృత్వంలో బహిరంగ టెండర్లను నిర్వహించారు. జాతరలో లడ్డూ, పులిహోర విక్రయానికి రూ.46 లక్షల గత ఏడాది రూ.45 లక్షలు తలనీలాలకు సంబంధించి రూ. 32 లక్షలు గత ఏడాది 25 లక్షలు విద్యుత్ వాడకానికి సంబంధించి రూ.13లక్షల 33వేలు పలకగా, గత ఏడాది రూ.10లక్షల 75 వేలు పలికింది. అయితే టెంకాయలు, పూలు పూజా సామాగ్రి టెండర్ల ప్రక్రియ వాయిదా పడ్డాయి వీటికి సంబంధించిన టెండర్ తేదిని త్వరలో ప్రకటిస్తామని దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, పాలకమండలి సభ్యులు, టెండర్ దారులు పాల్గొన్నారు.

# మదనాపురం ఊకచెట్టు వాగును సందర్శించిన బిజెపి నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఆత్మకూరుకు వెళ్లే రహదారి లో ఊక చెట్టు వాగు ను మండల బిజెపి నాయకులు వాగు దగ్గర అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణం దగ్గరికి, భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి, ముఖ్య నాయకులతో కలిసి అక్కడికి వెళ్లి, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతోమాట్లాడారు .భారీ వర్షాలు పడినప్పుడల్లా ఈ ఆత్మకూరు రహదారి రాకపోకలు బందు కావడం ప్రయాణికు లు, తీవ్ర ఇబ్బందుల కు గురి కావడం సిగ్గుచేటు అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యమని ఇప్పుడున్న ప్రభుత్వం విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప,ఇంత ముఖ్యమైన పనిని త్వరగా పట్టించుకోకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందే అని ప్రజలు విసిగించుకుంటున్న సంగతి మర్చిపోవద్దు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలైనా ప్రజలకు, ప్రయాణికులకు, వ్యాపార రంగానికి ఇంత, అత్యవసరమైన బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయకపోవడం ఇప్పటి పాలకుల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు, ఎవరు గెలిచినా, ప్రజలకు అత్యవసర పనులు గుర్తించి శ్రద్ధతో పని చేయాలి కానీ, ఒక పార్టీ నాయకులను ఇంకో పార్టీ నాయకులు విమర్శించుకోవడానికి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్, కౌన్సిల్ నెంబర్ బాబుగౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొండ వెంకటేశ్వర్లు శెట్టి ,దుప్పల్లి కృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మండల నాయకులు అమర్నాథ్ శెట్టి, కురుమన్న, నితిన్, హెూటల్ శ్రీను కురువ శ్రీను, భాస్కర్, శివ ,రాము, నాగరాజు, డి రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి వైద్య విద్యార్థికి నీట్ పీజీలో ఆల్ ఇండియా 16 ర్యాంక్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వైకుంఠ రెడ్డి మనవడు రిత్విక్ రెడ్డి ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 684 మార్కులతో 16వ ర్యాంక్ సాధించాడు. స్వప్న భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో చాలా చురుకైన విద్యార్థిగా ముందున్నాడు. అలాగే చిన్ననాటి నుంచి తన మనవడికి అన్ని విధాల ఆర్థిక తోడ్పాటు అందించిన నానమ్మ ప్రమీల తాతయ్య వైకుంఠ రెడ్డిల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ మనవడు రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు తో పాటు జాతీయస్థాయిలో 16 వ ర్యాంకు సాధించడం వెంకటేశ్వర స్వామి కృపగా భావిస్తున్నామని వారు అన్నారు.

## దేవాలయ కోనేరు పరిశీలించిన ఆర్కిటెక్చర్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అతి పురాతనమైన కోనేరు ను బుధవారం హైదరాబాద్ కు చెందిన ఆర్కిటెక్చర్ కల్పన సందర్శించి పరిశీలించారు. మంత్రి వాకిటి శ్రీహరి సూచన మేరకు ఈ పురాతన బావి పరిసరాలను పరిశీలించన్నట్లు తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులను కోనేరు కు సంబంధించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్చర్ కల్పన మాట్లాడుతూ తెలంగాణాలోని పురాతన బావుల సుందరీకరణ కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో బావి ఎలా ఉండేదో అలా తిరిగి కోనేరు అభివృద్ధి చేసేందుకు ఔత్సాహికుల సహాయంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మక్తల్ అధ్యక్షులు సురేష్, రవికుమార్,ఆలయ పూజారి ప్రభు, ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప,దేవేంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు చట్టాల పై అవగాహన సదస్సు

**గద్వాల ప్రతినిధి మేజర్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా గోన్ పాడ్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులకు చట్టసంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్యవివాహాలు, పి ఓ సి ఎస్ ఓ చట్టం తదితర అంశాలపై వివరంగా తెలియజేశారు. న్యాయ సహాయం పొందేవిధానం, లీగల్‌ఎయిడ్ సేవలు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై స్పష్టతనిచ్చారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మాట్లాడుతూ, డ్రాప్‌ఔట్స్ (విద్యార్థుల చదువు మానేసే సమస్య) తగ్గించడమే కాకుండా, పాఠశాల హాజరును పెంచడం అత్యంత అవసరం. పిల్లలు చదువు మానకుండా ప్రతిరోజూ పాఠశాలకు రావడం చాలా ముఖ్యం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి విద్యపై అవగాహన కలిగించాలి. ప్రభుత్వం అందించే సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు, మిడ్‌డే మీల్స్ వంటివి సరైన రీతిలో అమలులోకి వస్తే పిల్లలు పాఠశాలకు హాజరు కావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. గ్రామస్థాయి నుండి విద్యాపై సానుకూల దృక్పథం పెంపొందితే తప్పకుండా డ్రాప్‌ఔట్ రేటు తగ్గి హాజరు శాతం పెరుగుతుంది. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్జాఖాన్ పేట్ భూ బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం సర్జాఖాన్ పేట్ గ్రామంలో సానే లక్ష్మీ నారాయణ, శివలీల దంపతుల ఇంటి నిర్మాణ స్థలాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసి ఆ స్థలాన్ని బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి అక్రమంగా ఇవ్వడంతో ఆ దంపతులు ఆ స్థలం తమదేనని స్థలానికి సంబంధించిన పాత్రలు వారికి చూపిస్తే మాకు తిరుపతి రెడ్డి గ అండదండలు ఉన్నాయని, ఎవరికి అయినా చెప్పుకో అని దాడి చేయగా వారు పోలీసులను, కలెక్టర్ ను ఆశ్రయించిన ఫలితం లేకపోవడంతో నేడు స్వయంగా వారి నివాసానికి వెళ్లి భూ బాధిత దంపతుల ను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం నాడు పరామర్శించారు.ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ బిసి కమ్యూనిటీ భవన నిర్మాణానికి నేను వ్యతిరేకం కాదు,కాకపోతే బీసీ కమ్యూనిటీ భవనం అక్కడ నిర్మించినప్పటికీ కబ్జాకు గురైన భూ బాధిత దంపతులకు గ్రామంలో ఇంటి నిర్మాణ స్థలాన్ని కేటాయించి వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ఒక వైపు యూరియా కొరత మరోవైపు కాంగ్రెస్ నాయకుల భూ దందాలు ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పేడుతుంటే స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమి చేస్తున్నారని,కొడంగల్ నియోజకవర్గంలో అక్రమాలు చేస్తున్న మీ నాయకులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు.అదేవిధంగా సానే లక్ష్మీ నారాయణ శివలీల దంపతుల ఇంటి నిర్మాణ స్థలాన్ని కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకులపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికిబిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సందర్శించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్యా కిరణ్



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా ఉప్పేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తెలుగోనిపల్లి గ్రామములో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యాకిరణ్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా. సిబ్బందితో మాట్లాడుతూ. ఆశా కార్యకర్త మరియు సిబ్బందితో గ్రామాన్ని సందర్శించి, హెల్త్ ఎడ్యుకేషన్ మరియు ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని, వైరల్ ఫీవర్ ఉన్న కారణంగా మందులు పంపిణీ చేయాలని అత్యవసర మందులు ఉంచుకోవాలని, అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, డ్రైడే వంటి కార్యక్రమాలను నిర్వహించాలని, పాత నిటిని పారవేసి కొత్త నిటిని వాడాలని సందర్భంగా తెలిపారు. అనంతరం అంగన్వాడీ సెంటర్, మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నార అని అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. హ్యాండ్ వాష్ చేపించాక. పిల్లలకు ఫుడ్ ఇవ్వాలని తెలిపారు. ప్రక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల, హెడ్ మాస్టర్ శ్రీకాంత్ తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి శ్వేత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్త. పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా రైతులకు యూరియా సరఫరా



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలో యూరియాను రైతులకు సరఫరా చేయడంలో ప్రణాళి కబద్ధంగా ముందుకు వెళు తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్ పీఏసిఎస్‌సిఈఓ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. గత ఏప్రిల్ నుండి ఇప్పటివరకు మండలంలో 2 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని మండలంలో ఎక్కువ మొత్తంలో 18 వేల ఎకరాల్లో రైతులు వరి సాగును చేశారని ఒక్కో ఎకరాకు రెండు యూరియా బస్తాలను అందజేస్తున్నామని మొదటి విడతలో ఒకటి రెండో విడతలో మరొక యూరియా బస్తాలు రైతులకు ఇస్తున్నామన్నారు.. యూరియా అవసరాన్ని బట్టి జిల్లా వ్యవసాయ అధికారి తో మాట్లాడి సింగిల్ వుండో అధికారుల తో డిడి చెల్లించి ప్రతి మూడు రోజులకు ఒకసారి యూరియాను మండల కేంద్రానికి తీసుకువచ్చి సింగల్ విండో గోదాం నుండి పంపిణీ చేస్తున్నామన్నారు.. 266 రూపాయలకు ఒక బస్తా ఇవ్వడం జరుగుతుందని.. ఇప్పటివరకు 30శాతం యూరియాను రైతులకు అందజేశామని రెండవ విడత లో కూడా రైతులకు సరిపోయినంత యూరియా సకాలంలో ప్రభుత్వం నుండి తెప్పించి అన్నదాతలకు అందజేస్తామని ముందస్తుగా రైతులకు టోకెన్లు ఇచ్చి వారికి సరఫరా చేస్తున్నామని ఏం ఏ ఓ సైదులు యాదవ్ తెలిపారు.

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భంగా పెన్నులు పుస్తకాలు వితరణ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్థానిక సంత బజార్ పాఠశాల నందు విద్యార్థులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భం గా విద్యార్థులకు నేరటి రామ చంద్రయ్య ముదిరాజ్ పెన్ను లు పుస్తకాలు ఉచితంగా ఇచ్చారు. నీరటి నరసింహనాయుడు ముదిరాజ్, పటేల్ నరసింహులు, వీరనాగుల శంకర్, సంద లక్ష్మయ్య ముదిరాజ్, మాణిక్యాల బాలయ్య, రాగ్య నాయక్, సంద రాములు, లద్దల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నిడుగుర్తి నర్సరీలో నిర్లక్ష్యం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ప్రభుత్వ నర్సరీలో నిర్వహణ లోపాలు వెలుగుచూశాయి. సంరక్షణ లోపంతో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి, లబ్ధిదారులకు అందించాల్సిన మొక్కలు ఎండిపోతున్నాయి. రైతు సంఘం మండల నాయకుడు జోగు శంకర్ మాట్లాడుతూ %–% "నర్సరీని అధికారులు సక్రమంగా నిర్వహించాలి. లేకపోతే రైతులు, లబ్ధిదారులు నష్టపోతారు. పై అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## ఆంగ్లంలో పీహెచ్డీ డిగ్రీ పట్టా పొందిన శ్రీధర్ పోలీస్



**పాలమూరు మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ పోలీస్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆగ్లంలో పీహెచ్‌డీ డిగ్రీ పొందాడు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని "గురుకుల పాఠశాలలలో ఇంగ్లిష్ నేర్చుకోవడంపై డిజిటల్ సాధనాల ప్రభావం " అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ శ్రీధర్ కు డాక్టరేట్ లభించింది. శ్రీధర్ పోలీస్ ప్రాథమిక విద్యను తన గ్రామంలో పూర్తి చేసి, తరువాత పాలమూరు విశ్వవిద్యాలయంలో ఆచార్య గూడూరు మనోజ, డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి పర్యవేక్షణలో ఆంగ్ల సాహిత్యంలో పీజీ పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల భాషా శాస్త్రం-ఈ ఎల్ టీ లో డాక్టరేట్ డిగ్రీ సాధించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్ జె. సావిత్రి అయన పరిశోధనకు గైడ్ గా వ్యవహరించారు. డిజిటల్ సాధనాల వాడకం విద్యార్థుల ఇంగ్లిష్ నైపుణ్యాలను ఎంతవరకు ప్రభావితం చేస్తుందనే అంశాన్ని వివరంగా విశ్లేషిస్తూ శ్రీధర్ పరిశోధన చేశాడు. ఈ సందర్భంగా శ్రీధర్ పోలీస్ మాట్లాడుతూ, "ఈ విజయానికి కారణమైన నా తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రోత్సాహం, మద్దతు లేకపోతే ఈ స్థాయికి చేరుకోలేక పోయేవాడినని చెప్పారు. తెలంగాణ గురుకుల మైనారిటీ పాఠశాలలో పి.జి.టి ఆంగ్ల ఉపాధ్యాయునిగా మహబూబ్ నగర్ బాలుర-1 పాఠశాలలో 2019 నుండి పనిచేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి : డిఇఓ ప్రవీణ్ కుమార్




**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులలో కనీస సామర్థ్యాలను సాధించి గుణాత్మక విద్యను అందించాలని డిఈఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని వనరుల కేంద్రం దగ్గర నిర్వహించిన బోధన అభ్యాసన సామాగ్రి మేళ విజయవంతమైన సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాగ్రివిద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సృజనాత్మకతను గుర్తించాలని నేటి బాలలే రేపటి పౌరులని, వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలని అన్ని రంగాలలో రాణించేటట్లు కృషి చేయాలని కోరారు డీఎల్ఎం మేళాలో విస్తృతంగా బోధనాప కారణాలను ప్రదర్శించిన ఉపాధ్యాయులను అభినందించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎమ్ఓ) దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయు లకు జిల్లా విద్యాశాఖ తరఫున అభినందనలు తెలుపుతున్నామని, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయితేనేపై తరగతిలో విద్యార్థులు రాణించగలు గుతారని దీని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ మేళాలు ఆ దిశగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. మండలంలో ఉన్న 23 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రతి పాఠశాలనుంచి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంలో జిల్లాస్థాయికి 10 టి ఎల్ ఎం లు ఎంపిక చేయడం జరిగింది. తెలుగులో ఎంపీపీ ఎస్ అడ్డాకల్, ఎంపీపీ ఎస్ పొన్నకల్,ఎంపీ యుపిఎస్ గుడిబండ ఇంగ్లీషులో యుపిఎస్ బలీదుపల్లి, ఎంపీపీ ఎస్ కన్మ నూర్ ఎంపీపీఎస్ వద్దేపల్లి, గణితంలో ఎంపీపీ ఎస్ అడ్డాకల్ ఎంపీపీఎస్ పొన్నకల్, పరిసరాల విజ్ఞానంలో ఎంపీపీ ఎస్ కందూర్ (హెచ్‌సీ), ఎంపీపీఎస్ శాఖాపూర్ పాఠశాలలు ఎంపికయ్యాయి. వీరికి మెమొంటో ప్రశంసా పత్రంతో డీఈవో అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే పిఎల్ఎం మేలకు ఈ పది పాఠశాలలు రావాలని దుంకుడు శ్రీనివాస్ కోరారు. ఎంఈఓ వీ కురుమూర్తి మాట్లాడారు. తహసీల్దార్ శేఖర్, ప్రధానోపాధ్యాయులు జి.జ్యోతి, ఉపాధ్యాయులు రామలింగం ప్రకాష్, ఫయాజుద్దీన్ , స్ట్రాంగ్ టీచర్ దండు రాఘవ సి ఆర్ పి చెన్నయ్య, ఐఇఆర్పి కోఆర్డినేటర్ శివశంకర్ అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్, టిటియు జుర్రు నారాయణ, బిటిఎఫ్ బాలశంకర్, పిఆర్టియు శ్రీధర్ గౌడ్, టి పి యు ఎస్ రమేష్ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు రాఘవ,లక్ష్మణ్ గౌడ్,రమేష్ గౌడ్, రాములు, నాగమద్దిలేటి, సంపత్, శివకుమార్, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంజీవని సేవలను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో శిశు సంజీవని ఎస్. ఎన్. సి. యు కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుట్టిన వెంటనే శిశువులు ఏ అనారోగ్య సమస్యలతో శిశు సంజీవనిలో చేరుతున్నారు, రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. పుట్టిన చిన్నారులకు వెంటనే టీకాకరణ చేయాలని చిన్నపిల్లల వైద్య నిపుణులకు సూచించారు. శిశు సంజీవనీలో తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టిన చిన్నారులకు, పసిరికలు తదితర అనారోగ్య సమస్యలకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని. కావున అచ్చంపేట పరిసర ప్రాంతాలనున్న ప్రజలు శిశు సంజీవని సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తదనంతరం సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నడింపల్లి, చందాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ముఖ్యంగా సీజనల్ అంటు వ్యాధుల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డి ఎం హెచ్ ఓ వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. గర్భవతుల, చిన్నారుల టీకా కరణ రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. మన్న నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వాక్సిన్ మరియు మందుల నిల్వలను మరియు గర్భవతుల ఈడిడి (కాన్పు అయ్యి తేది) చార్ట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శిశు సంజీవని పీడియాట్రీషియన్స్ డాక్టర్ ప్రశాంత్, సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, మన్ననూర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గౌతం డివిఎల్ఎం కుమార్, ఫార్మసీ అధికారి భగత్, శ్రీకాంత్, ఇతర పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

**MISSING DOCUMENTS**

K.Yashoda Bai D/o K.Bhadru R/o Kalwakurthy (V&M) Nagar Kurnool District, Telangana. I Purchased the Plot Sale Deed No 6029/2018 registered at SRO Kalwakurthy. This Document cover has been lost on Date 25/05/2025, while we are Shifting from old House to New House in Gandhi nager Kalwakurthy, from that Day I am Missing My Documents. If anybody found that Document, Please Contact me Cell No.9441689900.

## నిక్కచ్చిగా వార్తలు రాసే విధంగా జర్నలిస్టులు తీర్చిదిద్దుకోవాలి



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీసి నిజాయితీగా, నిక్కచ్చిగా వార్తలు రాయగల జర్నలిస్టులుగా తయారవ్వాలి అని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధు గౌడ్ అన్నారు. బుధవారం ఊట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిజంలో నూతన మార్పులు తేవడానికి టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తోందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం హర్నిశలు పాటుపడుతోందని తెలిపారు. జర్నలిస్టులు తమ బాధ్యతలను విస్మరించకుండా నియమ నిబంధనలతో పని చేయాలని సూచించారు. జర్నలిస్టు ముసుగులో అక్రమాలకు పాల్పడితే యూనియన్ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి వెనుకాడబోమని, అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు కల్పించే దిశగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తోందని మధు గౌడ్ వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని వెంటనే వార్తలు రాయకుండా, పూర్తిగా పరిశీలించిన తర్వాత మాత్రమే ప్రచురించాలి అని సూచించారు. నకిలీ జర్నలిస్టులను అరికట్టడంలో సంఘం కట్టుబడి ఉంటుందని, నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఎడ్యుకేషన్ ఇంచార్జి రాజేష్, హెల్త్ కమిటీ ఇంచార్జి సంజీవ్, రఘు, వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజు, విఠోబా, వీరన్న, చంద్రశేఖర్, నర్సిములు, అజీజ్, ప్రహ్లాద్ రెడ్డి, సురేష్, ప్రతాప్ రెడ్డి పళ్ళ హనుమంతు, నాగరాజు, అశోక్, శ్రీనివాస్, కేశవులు, ఎల్లారెడ్డి, భానుచందర్, వెంకట్ రాములు, బ్రహ్మానందరాజు, కోరం శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లైంటు అయిన ఎస్.ఎం. రాఘవేందర్, తండ్రి : ఎస్.ఎం.కొండయ్య, నివాసము : ఇంటి.నెం.7-1-82/డి, న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ గారు ఈ క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని తన తల్లి అయిన ఎస్.ఎం.సులోచనా దేవి గారి నుండి గృహము దాన సెటిల్మెంట్ డాక్యుమెంట్ నెం.7835/2025 ద్వారా పొందినాడు. ఇట్టి ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం.1394/1995, తేది: 02-05-1995 గలది నా క్లైంట్ తల్లి అయిన ఎస్.ఎం.సులోచన దేవి గారి ఆధీనములో తేది: 02-12-2021వ రోజున హౌసింగ్ బోర్డు కాలనీ, మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతములో ఎక్కడో పడిపోయినది. అందుకుగాను మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ వారు మిస్సింగ్ సర్టిఫికేట్ కూడా జారీ చేసినారు. ఇట్టి ఆస్తిని నాక్లైంట్ అయిన ఎస్.ఎం.రాఘవేందర్ శుభం హౌసింగ్ ఫైనాన్సు, మహబూబ్‌నగర్ బ్రాంచ్ నందు మార్టిగేజి చేసి ఋణము పొందుటకు దఖాస్తు చేసుకొనినాడు. అట్టి లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన మరియు సదరు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి హక్కులు, అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఒక వారము రోజులలో ఈక్రింద అడ్రస్సు గల న్యాయవాదికి తెలియజేయగలరు. ఒక వారము రోజుల తర్వాత ఎవ్వరైనా వచ్చి ఇట్టి ఆస్తిపై ఎటువంటి హక్కులు కోరిన లేదా ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు చేసిన అట్టివి చెల్లనేరవు.

**ఆస్తి షెడ్యూల్ :** మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ అర్బన్ మండలము, బోయపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉండి, ప్రస్తుతము మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలో చేర్చబడిన భూమి సర్వే నెం.174 లోని మునిసపల్ వార్డు నెం.7, బ్లాకు నెం.1లోని న్యూ ప్రేమ్‌నగర్ వీధినందు ఓపెన్ ప్లాటుపై నిర్మించబడిన గరుణము ఇంటి నెం.7-1-82/డి యొక్క వైశాల్యము 170.00 చదరపు గజములు, సరియగు 142.50 చదరపు మీటర్లు, ఆర్.సి.సి. కప్పు కట్టన వైశాల్యము 650.25 చ.ఫీట్లు, టీన్ షీట్లు కప్పు కట్టడ వైశాల్యము 242.83 చ.ఫీట్లు

**ఇందుకు హద్దులు :**
తూర్పు : ఇతరుల గృహము పడమర : 15.0 ఫీట్ల రోడ్
ఉత్తరము : గృహము నెం.7-1-82/ఎ, దక్షిణము : 10.0 ఫీట్ల రోడ్

ఇట్టి విషయమును సమస్త సంబంధిత జనులకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

**ఇట్లు,**

**V.RAMAIAH** Advocate
Office : D.No.1-6-136/5, Subash Nagar, Telangana Chowrasta, Court Road, Mahabubnagar.
**Cell: 9440587543**

## వైభవంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామంలో బుధవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందు జ్ఞాన వేదిక నాగర్ కర్నూల్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమకు భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు చేశారు, శ్రీకృష్ణ భగవానుడిని పుర వీధుల గుండా ఊరేగిస్తూ, మహిళలు కోలాటాలు, భజన కీర్తనతో గ్రామమంత మారుమోగింది, ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-రఘుపతి పేట ఉత్సవ నిర్వాహకుడు నాగర్‌కర్నూలు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డాక్టర్ బాల స్వామి, మనోహర్, శ్రీనివాసులు, శివ, నిరంజన్, సాయి శంకర్, తిరుపతి, రాము, వెంకట, స్వప్న, మంతటి వెంకటయ్య, పర్వతాలు, జంగిలయ్య, యాదగిరి, జానకిరాములు, తదితరులు ఉన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్న డాక్టర్ జి చిన్నారెడ్డి



**వనపర్తి, మేజర్‌న్యూస్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా వనపర్తి పట్టణ కేంద్రంలో పోచమ్మ తల్లి నీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబా, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్, వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రోహిత్, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు, నాగార్జున, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నాయకులు రాగి అక్షయ్, ఇర్ఫాన్ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఉపాధ్యాయుడు రమేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** సంప్రదాయ సాహిత్యంలో విశేషమైన ప్రతిభ కనపరిచినందుకు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ సాధించిన, మిరాశిపల్లి కాంప్లెక్స్‌లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రమేష్ ని, పాఠశాల కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నవయసులోనే యూనివర్సిటీ స్థాయిలో, బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయమని, మును ముందు ఉపాధ్యాయ వృత్తిలో మరెన్నో పథకాలు సాధించాలని విద్యార్థుల జీవితాలకు అందమైన భవిష్యత్తును అందించాలని కొనియాడారు. సన్మానం పొందిన ఉపాధ్యాయుడురమేష్ మాట్లాడుతూ ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని మునుముందు మరింత బాధ్యతాయుతంగా విద్యార్థుల కోసం పనిచేస్తానని ప్రసంగించడం జరిగింది. ఉపాధ్యాయులు సత్యనారాయణ ,విష్ణు వర్ధన్, బుచ్చా చారి, సురేష్, రాజా రెడ్డి, స్వరూప, శ్వేతా పాల్గొనడం జరిగింది.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించిన పదవ తరగతి స్నేహితులు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** చిన్నమం దడి గ్రామానికి చెందిన (గుండెమోని నాగరాజు) పెద్దమందడి మండల ప్రభుత్వ జిల్లాపరిషత ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదివాడు. రెండు నెలల క్రితం అనారోగ్యంతో అతను మరణించాడు.! విషయం తెలుసుకున్న తోటి మిత్రులు.. .తన స్నేహితుని కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలని అనుకున్నారు! స్నేహమంటే బ్రతికుండగా తిరగడమే కాదు స్నేహితుల కష్టంలో కూడా తోడుగా ఉండాలని, నాగరాజు కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న స్నేహితులు, తమతోపాటుచదువుకున్న మిత్రుని కుటుంబానికి స్నేహితులు అందరూ కలిసి జమ చేసుకున్న 84,000/- వేల రూపాయలను ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. 2005-06 - పెద్దమందడి సంవత్సర బ్యాచ్ స్నేహితులు అందరూ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా శాఖను గాలికి వదిలేసింది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు
- నేటి బాలలే రేపటి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకొని విద్యపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్స్‌లో ప్రభుత్వ పాఠశాలలు %ఙ% ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ టిఎల్ఎం మేళలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమరి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్‌ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీకాలేజీ తీసుకువచ్చామని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్‌ను తీసుకు వచ్చామని, గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేయలేనిది 18 నెలల కాలంలో చేసి చూపించామని అన్నారు. విద్యార్థులకు ఆసక్తికరమైన బోధన ఉంటేనే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించగలరని ఆయన తెలియజేశారు ఉపాధ్యాయులు ఒకరితో ఒకరు పోటీపడుతూ అద్భుతంగా టిఎల్ఎం తయారు చేసుకొని రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యాయుల మధ్య పోటీ నాకు కనిపించింది చిన్నచింతకుంట మండల పాఠ్య అభివృద్ధిలో ముందంజ వేస్తారని ఆనందం వ్యక్తం చేశారు నిర్వాహకులు మండల విద్యాధికారి పి మురళీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అద్భుతమైన టిఎల్ఎం తీసుకొని వచ్చారని వారిని అభినందించారు పాఠశాలలనుండి వచ్చిన ప్రదర్శనలు జిల్లా స్థాయిలో కూడా పోటీ పడతాయని సందేహం లేకుండా అభినందించడం జరిగింది. ఈ మేలను పండుగ వాతావరణంలో నిర్వహించారు విద్యాభివృద్ధిలో సహకరిస్తు ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరము ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువా జ్ఞాపకాలతో సత్కరించడము జరిగింది ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శన చేసిన పదిమంది ఉపాధ్యాయులను మండల విద్యాధికారి పి మురళీకృష్ణ శాలువా జ్ఞాపకలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వెంకటేష్ తహసిల్దార్ కే ఎల్లన్న మాజీ కోఆప్షన్ సభ్యులు జి జి పౌలు మాజీ సర్పంచ్ లు వెంకటేష్ దామోదర్ మండల కాంగ్రెస్ నాయకులు వట్టెం శివకుమార్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి తెలుగు వెంకటేష్ వజీర్ బాబు శేఖర్ ప్రతాప్ లాల్ కోట జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయుడు గంగయ్య సీఆర్పీలు విజయసింహ ప్రవీణ్ కుమార్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లిలో యూరియా కొరతపై బీజేపీ నేతల నిరసన



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బీజేపీ నాయకులు బుధవారం పెద్దకొత్తపల్లి సొసైటీ కార్యాలయాన్ని చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్ద కార్పముల గ్రామానికి చెందిన రైతులు ఐదు రోజులుగా సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ టోకెన్లు మాత్రమే ఇస్తున్నారని, యూరియా పంపిణీ చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు బీజేపీ నేతలకు సమాచారం అందించారు. దీనితో హుటాహుటిన అక్కడకు చేరుకున్న బీజేపీ నాయకులు సొసైటీ సీఈవో సిరాజ్‌ను కలసి యూరియా కొరతపై వివరణ కోరారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ రభీ సీజన్‌లో సాగు తగ్గినా యూరియా సరఫరా మరింత తగ్గించడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొందరు ఆధార్ కార్డు, పాస్ బుక్ లేకుండానే అక్రమంగా యూరియా తీసుకెళ్తున్నారు. దాంతో నిజమైన రైతులు కష్టాలు పడుతున్నారు. యూరియా పంపిణీలో పారదర్శకత పాటించకుండా రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చింది. యూరియా కొరతతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నియోజకవర్గానికి చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కొత్త పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ అధికారిని కలిసి రైతులకు ఇబ్బందులు రాకుండా తక్షణమే యూరియా పంపిణీ ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సొసైటీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పధిర బీమేష్, బీజేవైయం జిల్లా కార్యదర్శి బీనమోని లింగస్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకల శివ, పెద్ద కార్పముల గ్రామ అధ్యక్షుడు బంటుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్ దంతన్‌పల్లి రైతుల గళం : ఎకరాకు 35 లక్షల పరిహారం ఇవ్వాలి



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా కొడంగల్ నియోజకవర్గానికి నీరు అందించేందుకు ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకం క్రమంలో ఊట్కూర్, దంతన్‌పల్లి శివారులో 400 ఎకరాల భూమి సేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో భూ నిర్వాసిత రైతులు నష్టపరిహారం, పునరావాసం అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల విన్నపం ఎకరాకు రూ.14 లక్షల పరిహారం అంటున్నారు. కానీ ప్రస్తుత మార్కెట్ ధరలో ఆ మొత్తంతో భూమి కొనడం అసాధ్యం. చెరువు కట్ట ఎత్తు పెరిగితే ఊట్కూరు గ్రామం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. %ణూ=% ఇప్పటికీ ప్రభుత్వం విడుదల చేయలేదు. చెరువుకు ఎంత ఆయకట్టు వస్తుందన్నదానిపై స్పష్టత లేదు. రైతుల డిమాండ్లు 1. వెంటనే %ణూ=% ప్రకటించాలి. చెరువు కింద సాగునీరు ఎంత వస్తుందో వివరించాలి. ఎన్ని కాలువలు ఎక్కడ నిర్మిస్తారో చెప్పాలి. ఎకరాకు రూ.35 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. చెరువు పూడికను 10 అడుగుల లోతు వరకు తీయాలి. చెరువు ఒండ్రు మట్టిని రైతులు పొలాలకు తీసుకెళ్లేందుకు అనుమతించాలి. ఊట్కూరును ముంపు గ్రామంగా గుర్తించి పునరావాసం కల్పించాలి. ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించేలా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. భూ నిర్వాసిత పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. 10. రైతుల భూములపై ఉన్న బ్యాంకు అప్పులు మాఫీ చేయాలి. మంత్రుల హామీ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రైతులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి రాజా నరసింహ మరియు మత్స్యపశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిను కలిశారు. "ఎకరాకు రూ.35 లక్షల పరిహారం విషయంలో కనీసం 80%-%85 శాతం రైతులకు అందేలా సీఎం వద్ద కేబినెట్‌లో చర్చిస్తాం" అని మంత్రి రాజా నరసింహ హామీ ఇచ్చారు. రైతు బీమా, రైతు భరోసా, అప్పు మాఫీ, సంక్షేమ పథకాలు అన్నీ భూ నిర్వాసితులకు వర్తించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒక వారం రోజుల్లో రైతుల లాభం దృష్ట్యా స్పష్టమైన ప్రకటన వస్తుందని తెలిపారు. ప్రెస్ మీట్‌లో పాల్గొన్నవారు ఎం. గోపాల్ రెడ్డి, ఎం. భాస్కర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సూర్యప్రకాశ్ రెడ్డి మాజీ సర్పంచ్, వై. నారాయణ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్, యగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, శెట్టి రమేష్ సహా అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## నిండుకుండలా వెల్టూర్ చెరువు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మరియు కేఎల్ కెనాల్ వాటర్ కీ అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల తీర్పు భాగాన ఉన్న పలు గ్రామాలు తిప్పాపూర్, వెల్టూర్, తాడూర్, లత్తిపూర్ తదితర గ్రామాల చెరువులు నిండుకుండలా మరి మత్తడి దుంకుతున్నాయి. దీంతో దిగువనకు కృష్ణమ్మ నీళ్లు పరవళ్ళు పారుతూ దిగువన ఉన్న డిండి చెరువులోకి చేరుతున్నాయి.సరైన కాల్వల సదుపాయం లేకపోవడం రైతన్నలపొలాల్లోకిపారుతూ నీళ్లు వెళ్లడంతో రైతన్నలు పండించిన వరి, పత్తి పంటలను కురుస్తున్న వర్షాలకు వస్తున్న కేఎల్ఐ నీటికి ఇబ్బందిగా మారిందని చెప్పవచ్చు.ఒకపక్క చెరువులు, కుంటలు, నిండి కృష్ణమ్మ పరవళు తొక్కుతున్న వేళా సంతోషం పడుతున్నప్పటికీ మరోపక్క కొంత దిగువన ఉన్న పొలాలకు వరద ప్రభావం దెబ్బతిన్న పంటలు రైతన్న కళ్ళలో ఆవేదన కనబడుతుంది. ఆయా గ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఇంజనీర్ అభిలాష్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే డా "చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదినం సందర్భంగా మండల యువ నాయకుడు ఇంజనీర్ అభిలాష్ ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అయన మాట్లాడుతూ ముమ్ముందు మండలంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి రాబోయే స్థానిక ఎన్నికలలో మన యువత ముందు సేవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి గ్రామంలో యువతనే అధికారం చేపట్టాలన్నారు. అదేవిధంగా వారు గ్రామ గ్రామాలలో యువత మన దోస్తుల సైన్యం గ్రూప్‌లో చేరి మంచి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, శరణ్ నాయక్,దోస్తుల సైన్యం యువకులు అభిలాష్, అంజప్ప, జములప్ప, తొట్ల ఈదప్ప,శశిధర్, కమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృత్యాధార బోధనను ప్రోత్సహిద్దాం



**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రాథమిక స్థాయి లోనే విద్యార్థులకు కృత్యాధార బోధనను అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని కున్ని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్‌తో కలిసి 3వతరగతి గదిలో ఉపాధ్యాయుల భోధనతీరును పరిశీలించారు. తెలుగులోని బాల భీముడు పాఠ్యాంశంలోని పదాలను, విద్యార్థులచేత బోర్డుపై రాయించి,చదివించి, వివిధ ప్రశ్నలకు సమాధానాలను విద్యార్థుల ద్వారా రాబట్టారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరిచేలా కృత్యాధార బోధనను పాటించి, ప్రోత్సహించాలన్నారు. ప్రతి తరగతి గదిలో సామర్థ్యాలు తెలియజేసేచార్టును అతికించాలని సూచించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించడానికి కృత్యాధార భోధన సహాయపడుతుందని పలు సూచనలు ,సలహాలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రగామిగా లయన్స్ క్లబ్ సేవలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అగ్రగామిగా లయన్స్ క్లబ్ సేవలు సమాజంలో కొనసాగుతున్నాయని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరీ రమేష్ బాబు అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలతో సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్, అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్,అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్, గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులు ఉన్నారు.

# రేపటినుండి ప్రతి గ్రామ పంచాయతీలో "పనుల జాతర 2025"

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పనుల జాతర 2025 లో భాగంగా రేపటినుండి జిల్లాలో అన్ని గ్రామపంచాయతి లలో భారీ ఎత్తున పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం,కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.పి.డి..ఓ లు,ఎం.పి. ఓ లు, ఏ.పి.ఎం.లు, ఏ.పి.ఓ.లు,మిషన్ భగీరథ,పంచాయతీ రాజ్ ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పనుల జాతర లో భాగంగా నిర్వహించాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మంత్రి, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులను ఆహ్వానించి వారి చేత గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం,కొత్తగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని కోరారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, మేకల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్. నాడెప్ కంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, వ్యక్తి గత ఇంకుడు గుంతల పనులు, పంచాయతీ రాజ్ శాఖ క్రింద గ్రామ పంచాయతీ, అంగన్ వాడి భవనములు, స్కూల్ టాయిలెట్స్, అంగన్ వాడిటాయిలెట్స్ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ సోక్ పిట్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులుకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో రేపు కనీసం ఒక పని భూమి పూజ చేయడం/ప్రారంభం చేయాలని ఆమె ఆదేశించారు .పనుల జాతర 2025 లో భాగంగా 3068 పనులకు గాను రూ.59.41 కోట్ల అంచనాలతో కొత్తగా పనులు భూమి పూజ చేసి ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పనుల జాతర 2024లో భాగంగా 26 నవంబర్2024 రోజున జిల్లాలో అన్ని గ్రామపంచాయతిలలో భారీఎత్తున పంచాయతీ రాజ్ %ఢ% గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు ఇందులో మహిళ శక్తి ఉపాధి భరోసా క్రింద పశువుల పాకలు, అజోల్ల, నాడెప్ కాంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, ఎస్సీ/ ఎస్టి భుమి అభివృద్ధి పనులు. పొలం బాటలు క్రింద పొలాలకు వెళ్ళే రహదారుల పనులు, జలనిధి (జల సందాయని జన భాఘిదారి) క్రింద చెక్ డామ్స్, ఊట కుంటలు, పారం పౌండ్స్, రూప్ టాప్ రేన్ వాటర్ హర్ వేస్టింగ్ పనులు, బోర్ వెల్ రీచార్జ్ పనులు, రూరల్ సాని టేషన్ క్రింద వ్యక్తి గత ఇంకుడు గుంతలు, సి.సి రోడ్లు, గ్రామ పంచాయతీ మరియు అంగన్ వాడి భవనముల పనులను భూమి పూజ చేసి ప్రారంభించి, 31 మార్చి' 2025 లోపల 1943 పనులను పూర్తి చేసి, 40.62 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ పూర్తిచేసిన పనులనుఈనెల 22న ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి.ఓ నర్సింహులు, అదనపు పి.డి.లు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుదీర్‌ను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, మేజర్ న్యూస్ :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలలో వనపర్తికి చెందిన సుదీర్ యాదవ్ జాతీయ స్థాయిలో 51వ ర్యాంకు సాధించి శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. వనపర్తి 32వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ కుమారుడైన సుధీర్ ఎంపికయ్యారన్న విషయం తెలిసిన వెంటనే బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసానికి పిలిపించుకొని శాస్త్రవేత్తగా ఎంపికైన సుదీర్‌ను శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఇష్టంతో చదివి కష్టపడితే అద్భుతాలు సృష్టిస్తారని దానికి ఉదాహరణ సుధీర్ అని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో ఎక్కువగా కేరళ, తమిళనాడు ఇతర రాష్ట్రాల విద్యార్థులు విజయం సాధించేవారని కెసిఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ఆయన సాధించిన ప్రగతి ఈ పదేళ్ల కాలంలో తెలంగాణ సుస్థిర, ఆర్థిక ప్రగతి సాధించినందువల్లనే, తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని అన్నారు. శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, అశోక్, తిరుమల్ ,కంచెరవి, మహేశ్వర్ రెడ్డి, జోహేబ్, చిట్యాల రాము, మల్లికార్జున స్వామి, పెండ్యం శ్రీనివాసులు, వెంకటస్వామి, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో ఘనంగా పోచమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ, దేవతల బోనాలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంతో పాటు మండలంలోని తురకలపల్లి, చంద్రయన్ పల్లి పోచమ్మ, ఈదమ్మ దేవతలా బోనాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలకు పసుపు కుంకుమలతో బొట్లు పెట్టి వేపాకులతో అలంకరించి అందులో నైవేద్యం పెట్టి డప్పు చప్పుడు వాయిద్యాలతో మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకొని పూనకాలతో గ్రామంలో ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి చుట్టు ప్రదక్షిణలు చేసి పోచమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ అమ్మవార్ల దేవాలయం వద్దకు వెళ్లి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంతా పోచమ్మతల్లి, ఈదమ్మతల్లి, ఎల్లమ్మతల్లి దేవాలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి పాడిపంటలు బాగా పండాలి. రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలోపిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, మాజీ ఎంపీపీ నిర్మల గుండె విజేందర్ గౌడ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్ , పిఏసిఎస్ డైరెక్టర్ జగన్మోహన్, గుండె కొండలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ రాణి నరేందర్ రెడ్డి, రాచమల్ల చంద్రశేఖర్, గుండె శివ గౌడ్, కేశముని శంకర్ గౌడ్, కుకుడాల శ్రీనివాసులు, పసుల వెంకట్ రెడ్డి, కందికంటి శ్రీనయ్య గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, సత్తార్, లక్ష్మయ్య, పల్ల వెంకటయ్య, తిరుపతయ్య, గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** బుధవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో రికార్డ్సును, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్‌బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జి సీఐ, నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి , పెబ్బేరు రెండవ ఎస్సై, దివ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన సదస్సు



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశమేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా. మంగళవారం పెబ్బేర్ మున్సిపాలిటీ 5వ వార్డులో అంగన్వాడీ బిల్డింగ్ దగ్గర డెంగ్యూ మలేరియా వ్యాధుల నివారణ అవగాహన మరియు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను. స్పెషల్ ఆఫీసర్ మిరాజ్ అహ్మద్ నిర్వహించారు.మున్సిపల్ కమీషనర్ ఖాజా అరీఫుద్దీన్. మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కుండలలో టైర్లలో కులర్‌లలో, పూలకుడిలలో నీరునిల్వలేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల నేపథ్యంలో వర్షపు నీళ్లు కారే చొదు మిద్దెలు, పెంకుటిల్లు వంటి ఇల్లు ఉన్న వాళ్ళు ఏదైనా ప్రమాదం జరగక ముందే వెంటనే అటువంటి ఇల్లును ఖాళీ చేసి వేరే చోటు కి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు బాలేశ్వరమ్మ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగష్టు 2025

## క్షేత్రస్థాయిలో బిజెపి పటిష్టతకు కృషి చేయాలి



**లింగాల,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో బిజెపి పటిష్టతకు కృషి చేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పద్మన్నపల్లి గ్రామంలో బిజెపి జెండా దిమ్మె ఏర్పాటుకై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలోని అన్ని శ్రేణులను కలుపుకొని పార్టీ శక్తి కేంద్రాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులను గురవుతూ విసుకు చెందారని విమర్శించారు. బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. అందరి భాగస్వామ్యంతో దేశంలో అతి పెద్ద జాతీయ పార్టీ అయినా బిజెపిని సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బిజెపితోనే దేశంలో సుపరిపాలన సాధ్యమని అన్నారు. భారతదేశ అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోది దేశ సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని హామీలను విస్మరించి పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విష్ణు, హేమంత్, మహేష్, ఈశ్వరయ్య, కిషోర్, శంకర్, రమేష్, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు రవీందర్, సురేందర్ రెడ్డి,రవి, శ్రీకాంత్ రెడ్డి, గణేష్ ,యాదవ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

### అప్పి రెడ్డి పల్లి పోలీస్ శ్రీధర్‌కు ఉస్మానియా పి ఎచ్ డి ప్రదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోలీస్ శ్రీధర్ కు ఉస్మానియా విశ్వవిద్యాల యం నుండి ఆగ్లంలో పీహెచ్‌డీ డిగ్రీ పొందాడు. ఆయన పరిశోధన రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని గురుకుల పాఠశాలలలో ఇంగ్లిష్ నేర్చుకోవడంపై డిజిటల్ సాధనాల ప్రభావం అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ శ్రీధర్ కు డాక్టరేట్ లభించింది శ్రీధర్ పరిశోధన చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన నా తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు అందరికీ నాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు ఇచ్చిన ప్రోత్సాహం, మద్దతు లేకపోతే ఈ స్థాయికి చేరుకో లేక పోయేవాడిని" అని చెప్పారు. తెలంగాణ గురుకు ల మైనారిటీ పాఠశాలలో 2019 లో ఉద్యోగం పొంది ప్రస్తుతం పి.జి.టి ఆంగ్ల ఉపాధ్యాయునిగా మహబూ బ్ నగర్ బాలుర-1 పాఠశాలలో పనిచేస్తున్నారు. తమ గ్రామ విద్యార్థికి పి ఎచ్ డి పట్టా రావడం పట్ల అపి రెడ్డిపల్లి గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి:



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం కోస్గి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ ఐ గా విధులు నిర్వర్తిస్తూన్న ఆంజనేయులు ఏస్ ఐ గా పదోన్నతి పొందడంతో ఆయనకు నియామక పత్రం అందించారు. బుధవారం నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఏస్ ఐ గా ఆంజనేయులు ను నియమించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు %ూ×%గా రెండు స్టార్ లను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎస్ ఐ గా పదోన్నతి పొందిన ఆంజనేయులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2 గా బదిలీ చేయడం జరిగిందని నారాయణ పెట్ ఎస్పీ తెలిపారు.

### గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**పెబ్బేరు. మేజర్ న్యూస్ :** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఉత్సవాలను హిందూ, ముస్లింలు సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. మండపాల వివరాలను పోలీసుస్టేషన్ లో తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు. రాత్రి పదిలోపు పూజలు,ఇతర కార్యక్రమాలన్నీ ముగించాలని సూచించారు.మద్యం సేవించికానీ, అనుమతి లేని కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా శ్రీరంగాపూర్ పోలీస్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** బుధవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. శ్రీరంగాపూర్ మండలంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జి సీఐ, నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, పెబ్బేరు రెండవ ఎస్సై, దివ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి పదవికి బీసీలు అర్హులు కారా!!



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** భారతదేశ రెండో అత్యున్నత ఉపరాష్ట్రపతి పదవికి దేశంలో బీసీలు అర్హులు కారా.. ఇండియా కూటమికి గానీ కాంగ్రెస్ పార్టీకి గానీ బీసీలు కనబడలేదా అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్‌సాగర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. భారతదేశ స్వాతంత్రానంతరం ఇంతవరకు ఒక బీసీ బిడ్డ ఉపరాష్ట్ర పదవికి నోచుకోలేదు ఈసారి ఎన్డీఏ ప్రభుత్వం ఒక బీసీ బిడ్డ రాధాకృష్ణన్ కు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవం కోసం మన బిడ్డను అందరం ఓటు వేసి గెలిపించుకోవాలని అనడం చాలా విడ్డూరం, రాహుల్ గాంధీ సామాజిక న్యాయం అంటూ దేశవ్యాప్తంగా ముందుకు వెళ్తున్నాడు, తెలంగాణలో బీసీలకు న్యాయం కావాలని కులగణన చేయించినటువంటి వ్యక్తికి ఎందుకు ఒక బీసీ బిడ్డ కనిపించలేదా అని సూటిగా అడుగుతున్నామన్నారు. దేశంలో 60 శాతం పైగా ఉన్న బీసీలు ఇండియా కూటమికి కనబడలేదా! ఒక బీసీ బిడ్డకు అవకాశం కల్పించి ఆత్మగౌరం కోసం, సామాజిక న్యాయం కోసం అడుగులు వేద్దాం అంటే బాగుండేది కానీ ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించి మన ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, తెలుగువాడిని గెలిపించుకుందాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని శ్రీనివాస్ సాగర్ అన్నారు.సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఏమైనా బీసీలకు న్యాయం చేశాడా అని శ్రీనివాస్ సాగర్ ప్రశ్నిస్తూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరిన సందర్భంలో బీసీల లెక్కలు తేల్చిన తర్వాత రిజర్వేషన్ల గురించి చూద్దామన్న వ్యక్తి కి ఈరోజు బీసీలు ఎలా ఓటి వేసి గెలిపిస్తారని ఆయన అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో ధర్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ దేశ ఉప రాష్ట్రపతి ఎన్నికలలో మాత్రం అగ్రకులానికి చెందిన వ్యక్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా నియమించి సామాజిక న్యాయాన్ని మరోసారి గంగలో కలిపిందన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు మాజీ కౌన్సిలర్ కాకర్ల వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని మూడో వార్డులని శ్రీనగర్ కాలనీ, సింగర్ బేస్, శాంతినగర్ వీధిలలో నెల కొన్న ప్రజా సమస్యలను పరిష్కరించా లని అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య బుధవారం మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుండి పట్టణంతో పాటు మూడో వార్డులోని శ్రీనగర్ కాలనీ, సింగర్ బేస్, శాంతినగర్, శాసనపల్లి రోడ్డులో గల పలు విద్యుత్ లైట్లు వెలగడం లేదని చీకటితో ఉండడంతో అవార్డు ప్రజలు తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్యను తీర్చాలనీ కోరారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్నందున రాత్రి సమయా లలో విష జంతువులు సంచరిస్తున్నందున ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఆగస్టు 27 నుండి వినాయక చవితి ప్రారంభం అవుతుంది కాబట్టి వార్డులోని సింగర్ బేస్, శ్రీనగర్ కాలనీ, శాంతినగర్,శాసనపల్లి రోడ్డు లో గల వినాయక మండపాల దగ్గర సైతం మొలసిన మురికి కంప చెట్లను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయాలని శానిటైజ్ చేసి ప్రజల ఆరోగ్యా ఎన్ని కాపాడాలని అన్నారు. వీధులలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే మున్సిపల్ కమిషనర్ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ వార్డులలోని సమస్యలను పరిష్కరించి వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని ఆయన మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య లకు వివరించినట్లు తెలిపారు. కాగా వినాయక మంట పాల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకొని శుభ్రంగా ఉంచే విధంగా సిబ్బందికి ఆదేశాలు ఇవ్వనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## జాజాపూర్ వద్ద ప్రధాన రహదారి గుంతలు పూడ్చించిన ఎస్ఐ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వారం రోజులు గా కురిసిన వర్షాలకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామం వద్ద ప్రధా న రహదారిపై ఏర్పడిన గుంత లను రూరల్ ఎస్సై రాముడు చొరవ తీసుకుని మరమ్మతు చేయించారు.రోడ్డు గుంతలు పడడం వల్ల వాహనదా రులు, గ్రామస్థులు రాకపో కలకు ఇబ్బందులు పడుతు న్న విషయం రూరల్ ఎస్.ఐ. రాముడు గారి దృష్టికి వచ్చిం ది. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే స్పందించిన ఎస్ఐ సంబంధిత సిబ్బందితో కలిసి మోరం, మట్టి వేయించి గుంతలను పూడ్చించేలా చర్యలు చేపట్టారు.ఈ సంద ర్భంగా ఎస్ఐ రాముడు మాట్లాడుతూ రోడ్లపై గుంతలు ప్రమాదాలకు దారితీయవచ్చని, పోలీసులు కేవలం చట్ట పరిరక్షణకే పరిమితం కాకుండా ప్రజల సౌకర్యం, భద్రత కోసం సామాజిక బాధ్యతతో కూడిన పనులు చేస్తారని తెలిపారు.అలాగే ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి సమస్యలు గమనించిన పుడు వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించాలని సూచించారు ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్స్ కుర్మయ్య, సురేందర్ నాయక్ ఉన్నారు.

## గణేష్ మండపాల అనుమతికై ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి : ఎస్సై వెంకటేష్ గౌడ్



**లింగాల, మేజర్‌న్యూస్:** వినాయకచవితి పర్వదినం పురస్కరించుకొని గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో అనుమతి ఉంటేనే గణేష్ ఉత్సవాల మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ ప్రతిమ ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆన్లైన్ ఒక కాపీని పోలీస్ స్టేషన్లో సమర్పించాలని అన్నారు. తనిఖీ చేయడానికి వచ్చే అధికారులకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న కాపీని చూపించి తనిఖీ బృందాలకు సహకరించాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి10 గంటలవరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. గణేష్ దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని నిర్వాహకులు సూచించారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు



**కోడేరు, మేజర్ న్యూస్:** రోజు కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం మైలారం గ్రామానికి చెందిన యాలకంటి అలివేలు ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అన్నారు. ప్రభుత్వం పాత ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలను గుర్తించి ఎలాంటి నియమ నిబంధనలు విధించకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అక్కడికి చేరుకొని కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు.

### కరెంట్ షాక్ కు గురై మరణించిన మల్లేష్ యాదవ్ పార్తివదేహానికి నివాళులర్పించిన : డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ నిన్న కరెంట్ షాక్ గురై మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇవ్వడంజరిగింది.నివాళులర్పించినవారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు,పెద్దమందడి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాహీద్, తదితరులు పాల్గొన్నారు.

## అంబటిపల్లిలో ఘనంగా ముస్లిం మైనార్టీల వన ప్రవేశం



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఆకర్ చర్శంబా (చివరి బుధవారం) వన ప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పంట పొలాలలోకి వెళ్లి సయ్యద్ పీర్ల దర్గా దగ్గర ఫాతెహా ,సామూహిక భోజనాలు చేసి, మహిళలు, పిల్లలు ఆటపాటలతో, ఉయ్యాలలు ఊగారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ మన్నాన్, ఖాజా, ఆజం, సుల్తాన్, ధర్వేష్, నిరంజన్, అజీజ్,మదర్, మజీద్ , జమీల్, సయ్యద్,మన్సూర్, సలీం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పునుంతల మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం ఆగస్టు 22, 2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరగనుంది.ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు, అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మర్రి జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు అని మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్రావు తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, సీనియర్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు అందరూ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నల్లమలలో ఆవిష్కృతమైన అద్భుత జలపాతం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నల్లమల అడవి ప్రాంతంలోని అచ్చంపేట మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అద్భుత జలపాతం ఆవిష్కృతమైంది. మండల పరిధిలోని మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో ఎస్ఎల్బీసీ వెనక వైపు 500 మీటర్ల ఎత్తున ఉన్న కొండల మధ్యలో నుంచి జలపాతం జాలు వాడుతుంది. సుమారు 100 మీటర్ల దిగువన రెండు పాయలుగా విడిపోయి సూపర్లను ఆకట్టుకుంటుంది.

### శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలి. బాలానగర్ ఎస్సై లెనిన్ గౌడ్




**బాలానగర్ మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బాలానగర్ మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక మండపం నిర్వాహకులు, భక్తులు శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని బాలానగర్ మండల ఎస్సై లెనిన్ గౌడ్ సూచించారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో శాంతి సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆన్లైన్ ద్వారా మండపం నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని, పోలీసు శాఖ సూచించే నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవాలని, భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులు విధిగా పోలీసు శాఖకు తమ మండపం వివరాలు తెలియజేయాలని, పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వినాయక మండపం నిర్వాహకులు, తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## డీజేలను పెట్టరాదు : ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎట్టి పరిస్థితిలోనూ బీజేలు వినియోగించరాదని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన,పోలీస్ పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి,విగ్రహాలను రోడ్లపై, కాలిబాటలపై ప్రతిష్టించి ట్రాఫిక్కు అడ్డంకులు కలిగించరాదని, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని,సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాత్రి 10:00గంటల నుండి ఉదయం 6:00గంటల వరకు స్పీకర్లు వినియోగించరాదని, స్పీకర్ల శబ్దం విద్యాలయాలు, ఆసుపత్రులు, కార్యాలయాలకు ఇబ్బంది కలిగేలా ఉండరాదని, ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ పార్టీలకు చెందిన నాయకులు యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**కోడేరు, మేజర్ న్యూస్:** కోడేరు మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తి గత నెల 27వ తేదీన కనబడడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ జగదీశ్వర్ వివరణ కోరగా ఈనెల నాలుగో తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా రంగస్వామి మొబైల్ జడ్చర్ల సమీపంలో స్విచ్ ఆఫ్ అయిందని అన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఆయన తెలిపారు ఆచూకీ తెలిసినవారు కోడేరుపోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగలరని కోరారు 9505891328, 8639561510, 9963788614 నెంబర్కు సమాచారం అందించగలరు.

## సత్యా రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్లాబాదు గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి తండ్రి అయినటువంటి సత్య రెడ్డి అకస్మాత్తుగా మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సత్యారెడ్డి పార్థికదేహానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎంపీటీసీ రాజిరెడ్డి నీ ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ చౌడమ్మ దేవత బోనాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ చౌడమ్మ దేవత బోనాలు బుధవారము,పోతురాజుల నృత్య ప్రదర్శనతో,బండ్లు, బోనాలతో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా యన్మన్ గండ్ల,రుక్కంపల్లి,నవాబుపేట గ్రామాలకు చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు.అమ్మవారి ఆలయం చుట్టూ ఎద్దుల బండ్లతో, వాహనాలతో ప్రదక్షణగా చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. షి టీమ్ పోలీసులు




**ధన్వాడ మేజర్ న్యూస్ :** బుధవారం ధన్వాడలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, కవిత, జ్యోతి లు మాట్లాడుతూ. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీతత్యం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## వర్షానికి గూడు కోల్పోయిన కుటుంబం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలో మొహమ్మద్ బాబా ఇల్లు కూలిపోయింది. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని గ్రామ నేతలు కోరారు.

## బిసి దళపతి సత్యాగ్రహ దీక్ష కు తరలిరండి

నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : బిసి దళపతి ఆర్ కృష్ణయ్య 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకోసం ఈ నెల 25న హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు జిల్లా నుంచి బిసిలు భారీగా తరలి రావాలని బిసి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ ,నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎడ్ల కుర్మయ్యా ఒక ప్రకటనలో కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధ తతో కూడిన 42 శాతం రిజ ర్వేషన్ల సాధనకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనె ల 25 తారీఖున హైదరాబాద్ ఇందిర పార్కు దగ్గర సత్యా గ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా పరి ధిలోని బీసీ సామాజిక వర్గా నికి చెందిన మాజీ ప్రజా ప్రతి నిధులు, బీసీ జాగృతి సేన నాయకులు , స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలను కున్న నాయకులు పెద్ద ఎత్తు న తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గణేష్, దామరగిద్ద, మద్దూర్ మండల బోయినీ గజలప్ప , వెంకట య్య పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగష్టు 2025

## ఘనంగా పోచమ్మ బోనాలు పండుగ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల పండుగను బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళలు కొత్త బట్టలతో సిద్ధమై బోనాలు తీసుకొని గుంపులుగా మహిళలు బ్యాండు దప్పులతో ఊరేగింపుగా పోచమ్మ గుడి దగ్గరికి వెళ్లి మొక్కలు తీర్చుకున్నారు అయితే పోచమ్మ బోనాల పండుగను బుధవారం రోజు జరుపుకోవడం జరుగుతుంది మండలంలోని మిగతా గ్రామాలు మంగళవారం రోజు పోచమ్మ బోనాల పండుగను జరుపుకున్నారు చాలా ఏళ్ల నుంచి గోపాలపేట మండల కేంద్రంలో మాత్రమే బుధవారం రోజు పోచమ్మ బోనాలను నిర్వహించడం ఆనవాయితీగా వచ్చింది.

## డాక్టరేట్ డిగ్రీ పట్టా అందుకున్న జనంపేట గ్రామ నివాసి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగపూర్ మండల పరిధిలోని జానంపేట గ్రామ నివాసి అయిన యు. శంకర్ ఇటీవల 2024 సంవత్సరం చివర్లో పిహెచ్‌డిని తెలంగాణలో ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేయగా ఈనెల 19వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ తన 84 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో పిహెచ్‌డి డిగ్రీనీ ఇస్రో చైర్మన్‌వి నారాయణన్ మరియు యూనివర్సిటీ ఉపకులపతి రాములు మొలుగారం కలిసి అందజేశారు. పిహెచ్‌డిడిగ్రీనీ అందుకోవడం ద్వారా జీవితంలో ఒకమైలు రాయిని చేరుకోవడంగా భావిస్తున్నట్టు మరియు నా ఈ చదువులు చిన్నప్పటి నుంచి ఎంతో కష్టాలను అనుభవించి సహకరించిన తల్లిదండ్రులకు మరియు గురువులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. శంకర్ ప్రస్తుతం పానగల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో ఎకనామిక్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. తోటి అధ్యాపకునికి పి హెచ్ డి డిగ్రీ అవార్డు రావడంతో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సహచర అధ్యాపకులు ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## మహిళా డిగ్రీ కళాశాల లెక్చరర్ జి సుష్మ కు డాక్టరేట్ ప్రధానం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మంగళవారం తెలంగాణ రాష్ట్ర మహోన్నత విశ్వ విద్యాలయ పూదోట... ఉ స్మా ని యా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో పీహెచ్డీల ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ కుమార్ మొగ్లారం అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తిలో అర్థశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న.. డాక్టర్ జి సుష్మ కి.. ఈ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాను గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ చేతి మీదిగా స్వీకరించడం జరిగింది. ఒక దళిత కుటుంబంలో పుట్టి., ఒక మహిళగా అనేక అవరోధాలు ఎదుర్కొని, ప్రభుత్వ ఉద్యోగం సాధించినప్పటికీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ సాధించాలన్న కుతూహలంతో ఎంతగానో శ్రమించి.. ఉస్మానియా విద్యాలయ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఏ. కే. వాసుదేవా చారి గారి సూపర్ విజన్ లో ఎవల్యూషన్ ఆఫ్ అంగన్వాడి ఐసిడిఎస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేటను పొందడం జరిగిందనీ తెలిపారు.

## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 1,01,116/- విరాళం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కర్ణాటక రాష్ట్రం రైచూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీమతి %ు% శ్రీ పోలిశెట్టి రాజేశ్వరి పోలిశెట్టి అశోక్ బాబు దంపతులు వారి కుమారులు శ్రీమతి %ు% శ్రీ పోలిశెట్టి దీప్తి సంతోష్ కుమార్ దంపతులు , శ్రీమతి %ు% శ్రీ పోలిశెట్టి శ్రుతి సంపత్ వారి మనుమలు శోభిత్, చాతుర్య, ప్రవస్థీ, జశ్రిత గ 1,01,116/- ( ఒక లక్ష ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు )లి విరాళాన్ని ప్రకటించి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు, సత్యం సాగర్ ,వేముల సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్, కవీంధర్ రెడ్డి , గోవింద్ , భీమ కిశోర్ గారికి అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి సభ్యులు వారి కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సంద ర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, శ్రీను, ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయ ని, ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె తెలి పారు. గత ఏడాది మాదిరి గానే ఈ సారి కూడా గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయ ని, ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకో వాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబం ధించి నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్, కోస్గి, ఊట్కూర్ లలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అలాగే నిమజ్జన వేడుకలకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో నిమజ్జన ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాలలో జరిగే నిమజ్జన వేడుకలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చా అవకాశం ఉందని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటా మాదిరిగానే ఈ సారి కూడా రెండు పండగలను స్నేహ భావంతో, సంప్రదా యంగా నిర్వహించి నారాయణపేట పేరును నిలపాలని ఆమె కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలనుజిల్లాలోనిషేధించడమైనదని,అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరిం చాలన్నారు.

## శాస్త్ర , సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ

**- డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపినట్లు తెలిపారు. యువత రాజకీయాల్లో రావాలనే ఉద్దేశంతో 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, సిరాజ్ ఖాద్రీ, జహీర్ అఖ్తర్, సాయిబాబా, అజ్మత్అలీ, రాములుయాదవ్, గంజి ఆంజనేయులు, పీర్ సాధిక్, ఆవేజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. **యువతకు స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్వాల్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలోని యువతకు ఆదర్శ ప్రాయుడు, మంచి పరిపాలకుడు అని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -కలెక్టర్ విజయేందిర బోయి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వర్షకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,యన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పిఎంఏవై సర్వేను తనిఖీ చేశారు.పిహెచ్సిలో మంగళవారం రాత్రి ప్రసవించిన మహిళతో మాట్లాడి,ప్రాథమిక వైద్య కేంద్రం అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు,మండల వ్యాప్తంగా డెంగ్యూ కేసులు వివరాలను సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యల గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు,గ్రామంలో ఫీవర్ సర్వేలను కొనసాగించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలంలో డెంగ్యూ,సీజనల్ వ్యాధులుప్రబలే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో వర్షం నీరు నిలిచి ఉండడం గమనించి వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.10వ,తరగతి విద్యార్థులతో మాట్లాడారు.బోధన, సబ్జెక్ట్ లలో ఏదైనా ఇబ్బంది ఉన్నాయా అని అడిగారు.ప్రణాళికాబద్ధంగా చదివి వార్షిక పరీక్షలలోమంచి మార్కులతో 123మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని.పదో తరగతి ఉత్తీర్ణశాతం పెంచాలని,నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.యన్మన్ గండ్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పిఎంఏవై సర్వే ఏ విధంగా చేస్తున్నారు ప్రత్యక్షంగా పరిశీలించారు. యాప్లో ఫోటో క్యాప్చరింగ్ చేయటం గమనించారు.సర్వే గురించి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాం నాయక్, తహశీల్దార్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మండల, గ్రామ అధికారులు ఉన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుదీర్ ను సన్మానించిన డాక్టర్ జి చిన్నారెడ్డి



**వనపర్తి, మేజర్ న్యూస్ :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలలో వనపర్తికి చెందిన సుదీర్ యాదవ్ జాతీయ స్థాయిలో 51వ ర్యాంకు సాధించి శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. వనపర్తి జిల్లాకు చెందిన సుధీర్ యాదవ్ ఎంపికైన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి బుధవారం శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అంతటి ఖ్యాతి తెచ్చిన సుదీర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చిన్నారెడ్డి అన్నారు. యువకుడు సుధీర్ ను ప్రేరణగా తీసుకొని యువత పోటీ పరీక్షలలో రాణించాలని తెలంగాణ రాష్ట్రానికి ,మన వనపర్తి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుధీర్ తల్లిదండ్రులు మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ దంపతులను అభినందించారు. శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబా, పెండెం మన్యం యాదవ్, సుధీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీస్ లో జనరల్ బడ్డీ సమవేశం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామంలో ఆఖిల భారత ఐక్య రైతు కూలి సంఘం సమావేశం ఏర్పాటు చేశారు రైతు కూలి సంఘం జిల్లా నాయకులు సలీమ్ మాట్లాడుతు ఈనేల 25వతేదిన జరిగే ఆఖిల భారత ఐక్య రైతుసంఘం ఆధ్వర్యంలో మహబుబ్ నగర్ లో జరిగే రాష్ట ప్రథమ మహాసభకు ఐదు వేల మందితో విజయవంతం చేయలని,అందులో భాగంగా పాతపల్లి నుండి 300 మంది పోవల్సి ఉంటుంది. కబటీ గ్రామం నుండి రైతులు, మహిళలు, యువకులు భారిగా తరలిరావల్సిందిగా కోరుతున్నాను అన్నారు. నేటి వాతావరణం వల్ల రైతులు భారిగా నష్టపోతున్నారని ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని. అందుకు ధన్వాడ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా చేపటల్సి ఉంటుందని మాట్లాడరు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ అధ్యక్షులు పీకే రాములు రైతు సంఘం సభ్యులు టేరప్ప, వై. రాజు,బీరప్ప,తిమ్మప్ప, వై. నర్సింహులు రైతులు యువకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గత ఏప్రిల్ 25 నుండి 27 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 44వ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ బాలబాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో 6 మంది క్రీడాకారిణులు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి,44వ జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికై, ఈనెల 22 నుండి 24 వరకు బీహార్ రాష్ట్రం బుద్ధగయ కాలచక్రం స్టేడియంలో జరుగు జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు బీహార్ కు తరలి వెళ్లినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొను బాల బాలికలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పీడీలు శంకర్, పవన్ కుమార్ క్రీడా దుస్తులు అందజేసి వారిని అభినందించారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికై, తెలంగాణ జట్టు తరపున పాల్గొంటున్న మన జిల్లా క్రీడాకారిణులను, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. కళ్ళు ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాంజనేయులు, రమేష్ కుమార్, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు.

## భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : ఆర్డీవో జనార్దన్ రెడ్డి



**చారకొండ మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులు ద్వారా భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని కల్వక వర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో జనార్దన్ రెడ్డి సందర్శించారు. కార్యాలయంలో సౌకర్యాలు తదితర వాటిపై ఆరాతీశారు. కార్యాలయం అధికారులు, సిబ్బంది వివరాలను తహసీల్దార్ అద్దంకి సునితను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ మండలంలో ఇటీవల రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని పలు సూచలను ఇచ్చారు. తహసీల్దార్ అద్దంకి సునిత, డిప్యూటి తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, ఆర్ఐలు భరత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, సుజాత కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 23న చలో హైదరాబాద్ : టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23న చలో హైదరాబాద్, మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్,చంద్రయ్య, ఉపాధ్యక్షులు కథలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించి, పదవుల్లోతుల ద్వారా డీఈఓ, డిప్యూటీ డిఈఓ,ఎంఈఓ, డైట్ సిటీ కళాశాలల అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ జరిగే ధర్నాకు ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

### అనుమతి లేకుండా గణేష్ మండపాలని నిర్వహించకూడదు :

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలో, గ్రామాలలో నిర్వహించేటువంటి గణపతి మండపాలకి పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని మండపంనీ నిర్వహించాలనుకునేవారు మండపానికి అధ్యక్షత వహిస్తున్న వారు మొదటగా పోలీస్ వారికి సమాచారాన్ని తెలియజేయాలని అన్నారు. https://policeportal.tspolice.gov.in/index.htm అనే లింక్ ద్వారా ఆన్లైన్లో కమిటీ సంబంధించిన వారి నెంబర్లను పొందుపరిచి అప్లై చేసుకోవాలని తెలియజేశారు. రోడ్లకి అడ్డంగా గణేష్ మండపాలని వేయకూడదని, గణేష్ మండపం దగ్గర మైకులు, డీజే బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగే కార్యక్రమాలను నిర్వహించకూడదని అన్నారు. మండపానికి అవసరమయ్యే విద్యుత్ని విద్యుత్ అధికారు అనుమతితో, తగు జాగ్రత్తలతో ఏర్పాటు చేసుకోవాలని, మట్టి విగ్రహాలతో వినాయకుని పూజించుకోవాలని తెలియజేశారు.

## అడ్మిషన్ల పోస్టర్ విడుదల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల కల్వకుర్తి ఓపెన్ డిగ్రీ స్టడీ సెంటర్ ను బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు డాక్టర్ వై, వెంకటేశ్వర్లు, డైరెక్టర్, ప్రొఫెసర్ రవీంద్రనాథ్ సాల్మన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా అడ్మిషన్ల పోస్టర్ ను విడుదల చేశారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ బి, రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** భారతమాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హబీబ్ , వంకేశ్వరం నిరంజన్, రాష్ట్ర సంస్కృతిక సలహ సంఘం సభ్యులు ముచ్చర్ల దినకర్, వనపట్ల బచ్చిరెడ్డి మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు , సునేంద్ర జక్క రాజు, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గన్యాగుల గోపాల్ రెడ్డి, సలీం, వెంకటరమణ గౌడ్, రేణుబాబు సంపత్, గబ్బి రాజశేఖర్, పిడికిల్ల శ్రీను, తెలకపల్లి యాదయ్య , ఖానాపురం ప్రవీణ్, తైలి శ్రీనివాసులు.సుదర్శన్ గౌడ్ ,నగేష్ నియోజకవర్గంలోని పలు మండలాల చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**వనపర్తి, మేజర్ న్యూస్ :** ఐటీ రంగానికి ఆధ్యుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం భారత మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సాగర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అక్తర్, కమ్మర్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబా, రాగివేణు,కోళ్ల వెంకటేష్, సమద్, వెంకటేశ్వర రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్.** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, మాజీ కౌన్సిలర్ ఎజాస్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి, ముత్యాలు, పాండురంగారెడ్డి, ప్రవీణ్, ఆంజనేయులు, బాలరాజు, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, నాని యాదవ్, రేష్మ బేగం, రెహానా బేగం, దున్న సురేష్, సుభాని, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**రేవల్లి మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర రాజీవ్ చిత్ర పటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు పూలమాల వేసి నివాలర్పించారు. అయన మాట్లాడుతూ సాంకేతిక భారతానికి మొదటి అడుగు వేసి,దేశంలో ని అణగారిన ప్రజల బతుకుల్లో వెలుగులు నింపి, ఆఖరిక్షణం వరకు దేశం ప్రగతి కోసం బ్రతికిన నాయకుడు రాజీవ గాంధీ అని చెప్పుకోచ్చారు. ఈ నివాళులు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



**కోస్గి మేజర్ న్యూస్:** స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.బుధవారం కోస్గి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి టెక్నాలజీ ని పరిచయం చేసిన రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధిని ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ నిర్ణయాలతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన పరిపాలన దొరికిందని అన్నారు. దేశాన్నికి ఇందిరా కుటుంబం ఎంతో చేసిందని,వారి జీవితాలను పణంగా పెట్టిందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్,నాయకులు మాస్టర్ శ్రీనివాస్,ఇద్రిస్,బాలేష్,టెంట్ నర్సిములు, మహిపాల్ రెడ్డి, కోనేరు వెంకటయ్య, హాజీ, సోమశేకర్, విద్యాసాగర్, వెంకట్ రాములు గౌడ్, సురేష్, మడుగు వెంకట్, ఏజాజ్, ఫిరోజ్, సుధాకర్ గౌడ్, శశిధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఘురాం ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం,కౌన్సిలర్ ఆకుల లావణ్య వెంకటేష్, కపిలవాయి శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొయిజ్, సాధిక్, ఖాజా, చోటు భాయ్, మేరాజ్, ఖదీర్ మంత్రాల లాలు యాదవ్, లక్ష్మణ్,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో బుధవారం సాయంత్రం బస్టాండ్ ఎదురుగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు, మాజీ ప్రధాని దేశానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు, కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్ మాజీ ఎంపిటిసి బొప్పెల్లి నిరంజన్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లి శారద నాయకులు కొమ్ము ఆనంద్, కొమ్ము చంద్రశేఖర్ తిరుపతి రెడ్డి పర్వతాలు, ఖుర్షీద్, శివ, , ఎల్ల స్వామి, బాలస్వామి, ఫరీద్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**వనపర్తి, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతిని బుధవారం నాడు మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న ఆయనవిగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు వెంకటయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ మేస్త్రి బాలయ్య అబ్దుల్లా బి శాంతయ్య గంటా వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ లోకా రెడ్డి శ్రీశైలం శ్రీనివాసచారి గాజుల కోదండదం కవెల రాములు కర్ణాకర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



**పెబ్బేరు.మేజర్‌న్యూస్:** పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు బుదవారం పెబ్బేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,వెంకట రమణ,గంధం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,రామన్ గౌడ్,శ్రీహరి రాజు,శివ సాయి, గంధం రంజిత్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కుమార్,సర్వేశ్,కావలి బాలస్వామి,మాజీ డైరెక్టర్ రాములు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగష్టు 2025

## మా ఇల్లు కాలిపోయింది... ఆదుకోండి సార్

### - షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు పూర్తిగా దగ్ధం



**మద్దూర్ మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల తమ ఇల్లు పూర్తిగా దగ్ధమైందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం దొరేపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సకలి నర్సమ్మ ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయిందని అన్నారు. ఈ ఘటన రాత్రి 12 గంటల సమయంలో ఒక్కసారిగా ఆ గుడిసెలో మంటలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి,ఆ మంటలను నీళ్లతో ఆర్పడానికి ప్రయత్నం చేసిన అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయిందని, గ్రామస్తులు వెల్లడించారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. ఇంట్లో ఉన్న సామాగ్రి, నిత్యవసర సరుకులు, బట్టలు పూర్తిగా కాలిపోయినవని బాధితురాలు లబోదిబోమంటున్నారు. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితురాలు నర్సమ్మ తెలిపారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే పోటోను తన రక్తంతో పెయింటింగ్ వేసి అందించిన సంధ్య రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే సోషల్ మీడియా నాయకురాలు సంధ్య రెడ్డి తన రక్తంతో స్వయానా తనే ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి పోటో ను తయారు చేసి ఎమ్మెల్యేకు అందించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు ఈ విధంగా తయారు చేయడం తో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్య పోయారు.

## చెక్ డ్యాం తెగిపోలేదు

### - రైతులకు నష్టపరిహారం ఇస్తాం - ఇరిగేషన్ డీ ఈ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుడిబండ రాచాల మధ్యల గల చెక్ డ్యాం తెగిపోలేదని, బైరం చెరువుకు వెళ్లే ఫీడర్ ఛానల్ కు నిర్మించిన గైడ్వాల్ భారీ వర్షాలు కారణంగా తెగిపోవడంతో రైతుల పంట పొలాలు దెబ్బ తిన్నాయని వారికి ప్రభుత్వ పరంగా సాయం అందజేస్తామని ఇరిగేషన్ డి ఈ రమేష్, ఈ ఈ వెంకటయ్య, అడ్డాకుల తహసీల్దార్ శేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం చెక్ డ్యాం ను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడారు. చెక్ డాం నాణ్యత ప్రమాణాలతోనే నిర్మించామని రైతులు ఎటువంటి అపోహలకు గురికా వద్దని అన్నారు. కార్యక్రమంలో ఏఈ తులసిరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

- మొదటగా క్యూ లైన్‌లో భూమి పాస్ పుస్తకం ఆధార్ కార్డు పెట్టిన యూరియా లేదు
- నిరాశకు గురవుతున్న రైతులు



**కేటిదొడ్డి: మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాత పాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. పంటలు ఎదుగుదలకు ముఖ్యంగా వినియోగించే యూరియా కోసం రైతులు వారం రోజులగా ఎదురుచూస్తున్నారు తీరా ఈరోజు స్టాక్ అందుబాటులో ఉండడం ద్వారా వారం రోజుల ముందు భూమి పాసుపుస్తకం ఆధార్ కార్డు తో జత చేసి క్యూ లైన్ లో పెట్టుకున్న వారికి యూరియాను అందించాలని రైతులు కోరారు. కానీ ఆ రైతులకు యూరియా ఇవ్వడం కుదరదని మరల వచ్చే లారీ లోడ్ లో ఇస్తామని నిర్వాహకులు చెప్పడంతో రైతులను నిరాశకు గురి చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి రైతులకు యూరియా అందే విధంగా చూడాలని రైతులు తెలియజేశారు.

# జనజీవనానికి ఇబ్బందులు రాకుండా చర్యలు

- చర్ల తిరుమలాపూర్ రోడ్డుపై వరదనీరు
- వరద ప్రభావిత రహదారులపై వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు
- లోతట్టు ప్రాంతాల వారిని రక్షించేందుకు కలెక్టర్ చర్యలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలపరిధిలోని చర్ల తిరుమలాపూర్ రోడ్డుపై నిలిచిన వరద నీటిని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ఉయ్యాలవాడ నుండి చెర్ల తిరుమలాపూర్ వెళ్లే రోడ్డు మీదకు వరద నీరు చేరడంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని పలువురు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినట్లు, సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షాల కారణంగా రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చర్ల తిరుమలాపూర్ వెళ్లే రహదారి పైన ఉన్న లో లెవెల్ వంతెనకు ఇరువైపులా కోతకు గురైన రహదారిని పరిశీలించి పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల జిల్లాలో భారీ వర్షం కురిసినందున వాగులు, ఒర్రెలు ఉతృతంగా ప్రవహిస్తున్నాయని, ఎవరు దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. వ్యవసాయదారులు చేనులలో, విద్యార్థులు ముంపుకు గురి అయ్యేప్రదేశానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన జీవనానికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో వాగులు, కాజ్ వే ల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బందితో పహారా ఏర్పాటుచేసి అటువైపుగా ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల వారిని రక్షించడానికి ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయని, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని గుర్తించి వారికి పునరావాసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి విజయ్, నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పేదల ఇళ్లలో ఆకలికేకలు లేకుండా చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి అర్హుడి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం
- రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తి
- రూ. 30 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన
- జడ్చర్ల ఎమ్మెల్యే - జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనీ పేదల ఇళ్లల్లో ఆకలికేకలు లేకుండా చూడటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వెల్లడించారు.బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జెకె ప్యాలెస్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు మరియు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది ప్రతి పేద కుటుంబానికి భరోసా అని ప్రస్తావించారు. భవిష్యత్తుకు ఆర్థిక బలంతో పాటు, పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఈ ప్రక్రియ కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తయ్యాయని తెలిపారు. గతంలో అర్హులు ఎన్నో ఏళ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని గుర్తు చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. మా పాలనలో ఎవరు ఆకలితో ఉండరని,ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## గురుకుల పాఠశాల తనిఖీ అదనపు కలెక్టర్ సంచిత్ గంగవార్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సంచి గంగవార్ పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను తరగతి గదులను వంట శాలను మరుగుదొడ్లను పరిశీలించారు. వసతులు పరిశుభ్రంగా లేవని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగమణి మాల పై అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాఠశాలపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పరిసరాల ప్రాంతాలను వర్షపు నీరు నిలువ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి వర్షాకాలంలో వ్యాపించే సీజన్ వ్యాధులపై ఆరోగ్యంగా శ్రద్ధ చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757